




# తొలి సమయం

దిన పత్రిక

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 178 బుధవారం 02-07-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..




# మృతుల కుటుంబాలకు రూ.కోటి ఆర్థిక సహాయం

## ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**సిగాచి ఫార్మాను సందర్శించిన సీఎం,మంత్రులు**

**పరిశ్రమలో రాష్ట్రస్థాయి ఉన్నత అధికారులతో సమీక్ష**

**ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని ఆదేశం**

**సంగారెడ్డి, జులై 1 :** భారీ అగ్ని ప్రమాదం సంభవించిన ఇస్నాపూర్ మండలం పాశ మైలారం పారిశ్రామిక వాడలోని సిగాచి ఫార్మా పరిశ్రమను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం సందర్శించారు. భారీ అగ్ని ప్రమాదం జరిగిన సిగాచి పరిశ్రమలో ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పరిశ్రమ ఆవరణలో రాష్ట్రస్థాయి ఉన్నత అధికారులతో సమీక్ష నిర్వహించారు.అనంతరం మీడియాతో మాట్లాడారు. ప్రమాదానికి గల కారణాలను వెలికి తీయడం కోసం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో ఉన్నత స్థాయి అధికారులతో కమిటీ ఏర్పాటు చేసినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. కమిటీ నివేదిక ఆధారంగా ప్రమాదానికి గల కారణమైన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇలాంటి సంఘటనలు ఇతర పరిశ్రమలలో జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధ్యయనం కోసం కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు కమిటీ నివేదిక ఆధారంగా రాష్ట్రంలోని అన్ని పరిశ్రమలలో పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. నిరంతరం అధికారుల బృందం పరిశ్రమలను తనిఖీ చేయాలని ప్రమాదం జరిగే అవకాశం ఉన్నచోట జాగ్రత్త చర్యలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పరిశ్రమలు ఫైర్ సేఫ్టీ శాఖల అధికారులను ఆదేశించారు. పరిశ్రమల్లో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన మృతుల కుటుంబాలకు ప్రభుత్వం, పరిశ్రమల యాజమాన్యంతో కలిసి రూ.కోటి రూపాయల ఆర్థిక సహాయం అందజేసేలా చూస్తామని హామీ ఇచ్చారు.



# ట్రోల్స్ కాదు.. దమ్ముంటే నేరుగా రండి!

**మీరనుకుంటున్నట్లు సౌమ్యుణ్ని కాను.. విద్యార్థుల కోసం 14 సార్లు జైలుకు వెళ్లొచ్చా**

**కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు సవాల్**

**పార్టీని అధికారంలోకి తేవడమే లక్ష్యంగా పనిచేయాలని శ్రేణులకు పిలుపు**

**కాంగ్రెస్ నేతలకు బీజేపీ అధ్యక్షుడిపై వ్యాఖ్యలు చేసే అర్హత లేదు: కిషన్‌రెడ్డి**

**రాంచందర్‌రావు మిస్సైల్.. ఆయన చరిత్ర వింటే కన్నీళ్లొస్తాయ్: బండి సంజయ్**

**అందరి ఆమోదంతో రాంచందర్‌రావు ఎన్నిక: ఎంపీ ఈటల రాజేందర్**



**హైదరాబాద్, జూలై1:** విద్యార్థులు, న్యాయవాదుల కోసం గతంలో పోరాటాలు చేశానని.. ఇప్పుడు రాష్ట్ర ప్రజల కోసం పోరాటం చేస్తానని రాష్ట్ర బీజేపీ నూతన అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు అన్నారు. దూకుడంటే చొక్కా గుండీలు విప్పడం కాదని, నమ్మిన సిద్ధాంతం కోసం త్యాగాలు చేయడమని చెప్పారు. “మీరు అనుకుంటున్నట్లు నేను సౌమ్యుణ్ని కాను. ఉస్మానియా క్యాంపస్‌లో ఉన్నప్పుడు విద్యార్థుల కోసం 14 సార్లు జైలుకు వెళ్లొచ్చా. పోలీసుల లాఠీ దెబ్బలు తిన్నా. జితేందర్‌రెడ్డిని హత్య చేసిన నక్సలైట్లను అరెస్టు చేయాలని నాడు అసెంబ్లీ ముందు ధర్నా చేశా. అప్పుడే లాఠీచార్జిలో నా చెయ్యి విరిగింది. సోషల్ మీడియాలో ట్రోల్ చెయ్యడం కాదు.. దమ్ముంటే ఎదురుగా వచ్చి పోరాడాలి” అని కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలకు రాంచందర్‌రావు సవాలు విసిరారు. ఆ పార్టీల నేతలకు దమ్ము లేదు కాబట్టే పేరు లేని పేపర్లు పెట్టి, సోషల్ మీడియాలో సర్క్యులేట్ చేస్తున్నారని ఆరోపించారు. తప్పుడు ప్రచారం చేసిన వారిపై కేసులు పెట్టి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు తప్పుడు వార్తల ప్రచారం కోసం సోషల్ మీడియా యూనివర్సిటీలే పెట్టుకున్నాయని ధ్వజమెత్తారు.

మంగళవారం మన్నెగూడలో జరిగిన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కేంద్ర మంత్రి శోభా కరంద్లాజే రాంచందర్‌రావుకు నియామక పత్రం అందజేశారు. ఆయన ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. అనంతరం పార్టీ అధ్యక్షుడి హోదాలో రాంచందర్‌రావు తొలి ప్రసంగం చేశారు. బీజేపీ అధికారంలోకి వస్తేనే ప్రజాస్వామ్య, వికసిత తెలంగాణ సాధ్యమని అన్నారు. బీజేపీ అధికారంలోకి రావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బలాన్ని పెంచుకుందామని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీలో అందరితో చర్చించి తీసుకున్న నిర్ణయాలనే అమలు చేస్తామని చెప్పారు. నాడు నక్సలైట్లకు ఎదురొడ్డి పోరాడడం వల్లే నేడు ఓయూ, కేయూలు ఏబీవీపీకి అడ్డాలుగా ఉన్నాయని తెలిపారు. గోల్కొండ కోటపై కాషాయ జెండా ఎగరవేయాలంటే ప్రతి కార్యకర్తా కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు.

# బీఆర్ఎస్ హయాంలో బనకచర్ల ఊసేలేదు

**అవగాహన లేని సీఎం ఉండటం తెలంగాణ దౌర్భాగ్యం**

**కాంగ్రెసను మేమే నిద్రలేపాం : మాజీ మంత్రి హరీశ్‌రావు**



**హైదరాబాద్, జూలై 1:** తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రస్తావనేరాని బనకచర్ల ప్రాజెక్టు, ఇప్పుడు ఎవరి అండ చూసుకుని ముందుకు వచ్చిందో తెలంగాణ ప్రజలకు తెలియదా? అని మాజీమంత్రి హరీశ్‌రావు నిలదీశారు. తమ హయాంలోనే ప్రాజెక్టుకు సహకరించామంటూ సీఎం చెబుతున్నవన్నీ అబద్ధాలేనని పేర్కొన్నారు. ఏపీ ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా ఈ ప్రాజెక్టు నిర్మాణానికి సిద్ధమైతే.. కాంగ్రెసను నిద్రలేపింది తామేనని, బీఆర్ఎస్ చేసిన పోరాటం వల్లే బనకచర్లకు పర్యావరణ అనుమతులు లభించలేదని మంగళవారం ఎక్స్‌వేదికగా ఆయన తెలిపారు. రాష్ట్ర సాగు నీటి ప్రయోజనాల దృష్ట్యా.. అపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటుచేయాలని సీఎం ఎందుకు డిమాండ్ చేయడంలేదని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు పట్ల రేవంత్‌రెడ్డి చూపుతున్న గురు భక్తికి ఇది నిదర్శనం కాదా?.. దీనిపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# విద్యార్థుల హెల్త్ ప్రొఫైల్ రూపొందించాలి


**అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలు**



**హైదరాబాద్, జూలై 1:** సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల్లోని విద్యార్థులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, హెల్త్ ప్రొఫైల్ రూపొందించాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి మంగళవారం ఆయన ప్రజాభవన్‌లో సమీక్ష నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారుల (డీఎం అండ్ హెచ్‌వో)తో కలెక్టర్లు సమన్వయం చేసుకుని విద్యార్థుల హెల్త్ ప్రొఫైల్ కార్డులను రూపొందించాలని డిప్యూటీ సీఎం చెప్పారు. సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో అధికారుల పర్యటన, సమీక్షపై పకడ్బందీ క్యాలెండర్‌ను తయారు చేయాలని చెప్పారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న హాస్టళ్లపై నివేదికను రూపొందించాలన్నారు. గురుకుల విద్యాలయాల భవనాలపై సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు, విద్యుత్తు అవసరాలను తీర్చేందుకు అవసరమైన ప్రణాళికను తయారు చేయాలన్నారు. సమావేశంలో ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఎస్సీ గురుకుల విద్యాలయాల కార్యదర్శి అలుగు వర్షిణి తదితరులు పాల్గొన్నారు.

# మస్క్‌ను అమెరికా నుంచి పంపించేస్తాం!

- ప్రభుత్వ సబ్సిడీలు లేకుంటే మస్క్ తన దుకాణం మూసుకోవాల్సిందే
- తిరిగి దక్షిణాఫ్రికాకు పోవాల్సిందే
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరికలు
- ‘సూటిగా చెబుతున్నా.. సబ్సిడీలు వెంటనే తొలగించండి’ అంటూ మస్క్ ప్రతి సవాల్
- రిపబ్లికన్ పార్టీని పందుల పార్టీ అంటూ మండిపాటు.. కొత్త పార్టీ పెడతానని వెల్లడి



**వాషింగ్టన్, జూలై 1:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రపంచ కుబేరుడు ఈలాన్ మస్క్ మధ్య భేదాభిప్రాయాలు మరింతగా ముదిరాయి. మరోసారి ఒకరిపై ఒకరు బహిరంగంగా తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించుకున్నారు. “చరిత్రలోనే ఎవరూ పొందలేనంతగా మస్క్ సబ్సిడీలు పొందుతున్నారు. ఈ సబ్సిడీలే లేకుంటే రాకెట్ ప్రయోగాలు ఉండవు, శాటిలైట్లు ఉండవు, ఎలక్ట్రిక్ కార్ల ఉత్పత్తి ఉండదు. ఎలాన్ మస్క్ తన దుకాణం మూసుకుని సొంత ప్రాంతం దక్షిణాఫ్రికాకు తిరిగి వెళ్లిపోవాల్సిందే. అమెరికాకు ఎంతో సంపద మిగులుతుంది” అని ట్రంప్ తన సొంత సోషల్ మీడియా ‘ట్రూత్’లో పోస్టు పెట్టారు. ప్రభుత్వ ఖర్చులను నియంత్రించే ‘డోగె’ విభాగం ఎలాన్ మస్క్‌కు అందుతున్న సబ్సిడీల వ్యవహారంపై దృష్టిసారించాలని సూచించారు. ‘ట్రంప్‌ను దేశం నుంచి వెళ్లగొట్టే ఆలోచన ఏదైనా ఉందా?’ అని మీడియా ప్రశ్నించగా.. ‘ఇప్పటికైతే తెలియదు. కానీ ఈ అంశంపై మేం దృష్టిపెట్టాల్సి ఉంది’ అని ట్రంప్ వ్యాఖ్యానించారు. నిజానికి అమెరికా ప్రభుత్వ ఖర్చులను, సబ్సిడీలను తగ్గించేందుకు ఉద్దేశించిన ‘బిగ్ బ్యూటీఫుల్ బిల్లు’ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న ఎలాన్ మస్క్.. దానికి మద్దతిచ్చే ప్రజాప్రతినిధుల పదవులు ఊడగొడతానని ఇంతకుముందే హెచ్చరించారు. ఈ నేపథ్యంలోనే ఎలాన్ మస్క్ కంపెనీలు టెస్లా, స్పేస్ ఎక్స్‌లకు అందే సబ్సిడీల అంశాన్ని ట్రంప్ లేవనెత్తారు. దీనిపై ఎలాన్ మస్క్ గట్టిగానే సమాధానమిచ్చారు. “నేను సూటిగా చెబుతున్నాను. వెంటనే సబ్సిడీలన్నింటికీ కోత పెట్టేసుకోండి” అని ఎక్స్‌లో పోస్టు చేశారు. తాను కొత్త పార్టీ పెట్టబోతున్నానని మరోసారి ప్రకటించారు. “ఇప్పుడు మన దేశం ఏక పార్టీ పాలన ఉంది. అదో పందుల పార్టీ. ఇప్పుడు దేశంలో ప్రజా సంక్షేమాన్ని నిజంగా పట్టించుకునే కొత్త రాజకీయ పార్టీ రావాల్సిన సమయం ఆసన్నమైంది” అని మస్క్ పేర్కొన్నారు.

# రేవంత్‌రెడ్డీ.. చెరువుల్లో కట్టిన మీ నేతల ఇళ్లు కనబడటం లేదా?

**తెలంగాణలో అప్రకటిత ఎమర్జెన్సీ రాహుల్ గాంధీకి కనబడటం లేదా?: కేటీఆర్**

**హైదరాబాద్, జూలై 1:** “చెరువుల పరిసరాల్లో ఇళ్లు కట్టారంటూ పేదల ఇళ్లు కూలుస్తున్న నీకు.. అదే చెరువుల్లో మీ పార్టీ నేతలు అక్రమంగా కట్టిన భవంతులు కనబడటం లేదా.. మిస్టర్ రేవంత్‌రెడ్డి..” అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మంగళవారం ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. “కొడంగల్‌లో రెడ్డికుంటని పూడ్చేసి.. నువ్ మహల్ కట్టొచ్చు.. మీ అన్న తిరుపతిరెడ్డికి దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్‌లో ఇల్లు ఉండొచ్చు.. మీ రెవెన్యూ మంత్రి హిమాయత్ సాగర్‌లో ప్యాలెసలు కట్టొచ్చు.. మీ చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి చెరువు నడుమ గెస్ట్‌హౌస్, బఫర్ జోన్‌లో కేవీపీలాంటి పెద్దలు గెస్ట్ హౌసులు కట్టుకుంటే కనబడటం లేదా? పెద్ద బిల్డర్లు మీకు లంచం ఇచ్చి మూసి నదిలోనే అపార్ట్‌మెంట్లు కట్టుకుంటే.. అవి మీకు కనబడవు.. తమ ఇళ్లు కూల్చొద్దని, హైకోర్టు స్టే ఆర్డర్ ఉందని నిరుపేదలు నెత్తినోరు మొత్తుకున్నా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కనికరం చూపకపోవడం దుర్మార్గం” అని కేటీఆర్ మండిపడ్డారు. రాజ్యాంగం చేతిలో పట్టుకొని ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే రాహుల్‌గాంధీకి తెలంగాణలో అమలవుతున్న అప్రకటిత ఎమర్జెన్సీ కనబడటం లేదా? అని ప్రశ్నించారు. ప్రజల తరఫున ప్రశ్నిస్తామని, కాంగ్రెస్ హామీల అమలుకు నిలదీస్తూనే ఉంటామని కేటీఆర్ హెచ్చరించారు. ప్రజలను అయోమయంలో పడేసేందుకు కేసీఆర్‌ను తిట్టాలి.. చంద్రబాబును కాపాడాలి.. ఇదే సీఎం రేవంత్‌రెడ్డి వ్యూహమని మాజీ మంత్రులు గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్ అన్నారు. కేసీఆర్ సీఎంగా ఉన్నపుడు బనకచర్ల ప్రతిపాదనే లేదని, కేంద్రం బనకచర్లకు పర్యావరణ అనుమతులు నిరాకరించడం బీఆర్ఎస్ సాధించిన విజయమని పేర్కొన్నారు.



# జులై 9, 10 తేదీల్లో ఆధార్ మెగా క్యాంపులు

## జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జూలై 1**
జిల్లాలో ఆధార్ కార్డులో అవసరమైన వివరాల సవరణలు చేసుకునేందుకు ప్రత్యేకంగా మేగా ఆధార్ క్యాంపులు నిర్వహించ నున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు . జూలై 9 ,10 తేదీల్లో కలెక్టర్ కార్యాలయం, నవభారత్, పాల్వంచలో ఈ క్యాంపులు జరగనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆధార్ కార్డులో తప్పులున్న వారు, కొత్త సమాచారం జత చేయాలనుకునే వారు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ ఆధార్ క్యాంపులో పలు సేవలు అందుబాటులో ఉంటాయన్నారు . వాటిలో పేరు మార్పు లేదా సవరణ, పుట్టిన తేది సవరణ, లింగం మార్పు, చిరునామా సవరణ, మొబైల్ నంబర్ అప్డేట్, ఫోటో అప్డేట్, బయోమెట్రిక్ అప్డేట్, తల్లిదండ్రుల పేర్లను జోడించడం వంటి సేవలు ఉన్నాయి అని తెలిపారు . ప్రత్యేకంగా 5 15 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు బయోమెట్రిక్ వివరాలు తప్పనిసరిగా నవీకరించాల్సి ఉంటుం దన్నారు. అలాగే 0-5 ఏళ్ల పిల్లల ఆధార్‌లో తల్లిదండ్రుల పేర్లను జతచేసే అవకాశం కూడా ఈ క్యాంపులో కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కొన్ని వివరాలు ఆన్‌లైన్ ద్వారా అప్డేట్ చేయవచ్చు, మరికొన్ని మాత్రం ఆధార్ సేవా కేంద్రం నుంచే చేయాల్సి ఉంటుందని, ఉదాహరణకు, చిరునామా మార్పు ఆన్‌లైన్‌లో సాధ్యపడుతుంది కానీ మొబైల్ నంబర్ లేదా పుట్టిన తేది సవరణ వంటి సేవలు కేవలం ఆధార్ సేవా కేంద్రాల్లోనే చేయాలి. కొన్ని సవరణలకు జీవితంలో ఒక్కసారే అవకాశం ఉంటుందని అయన స్పష్టం చేశారు. కావున ఆధార్ డేటాలో ఏవైనా సవరణలు చేయించుకోవాల నుకుంటున్న జిల్లావాసులు తప్పక ఈ మేగా ఆధార్ క్యాంపులను సందర్శించాలని, తమ వివరాలను నవీకరణ చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# ఆపరేషన్ ముస్కాన్- పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

### బాలకార్మికుల వివరాలు తెలిస్తే వెంటనే సమాచారం ఇవ్వండి

### బాల కార్మిక వ్యవస్థ సమూల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాద్యతగా వ్యవహారించాలి



**తొలి సమయం భద్రాది కొత్తగూడెం జూలై 1**
బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ 11వ విడుత కార్యక్రమం జూలై 1 నుండి 31వ తారీఖు వరకు జిల్లాలో పటిష్టమైన ప్రణాళికతో అమలు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు. ఈ సందర్భంగా ఈ రోజు ఆపరేషన్ ముస్కాన్-%శ×% అధికారులు మరియు సిబ్బందితో కలిసి ఎస్పీ కార్యాలయంలో పోస్టర్ ను ఆవిష్కరించారు. బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ప్రతీ సబ్ డివిజన్ పరిధిలో ఒక ఎస్ఐ మరియు నలుగురు సిబ్బందిని ఒక బృందంగా నియమిచడం జరిగిందని తెలిపారు. పోలీసు శాఖతో పాటు ఇతర శాఖల అధికారులతో కలిసి సంయుక్తంగా దాడులు నిర్వహించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 05 ప్రత్యేక బృందాలు ఈ నెల రోజులపాటు ఆపరేషన్ ముస్కాన్-%శ×%లో భాగంగా బాలకార్మికులను గుర్తించడానికి దాడులు నిర్వహిస్తారని తెలియజేసారు .గత జనవరిలో జరిగిన ఆపరేషన్ స్మైల్ లో 40 మంది పిల్లలను గుర్తించి రాష్ట్రంలోనే జిల్లా ఐదో స్థానంలో నిలిచిందని తెలిపారు. ఎక్కడైనా బాలకార్మికులను గుర్తిస్తే వెంటనే 1098 లేదా డయల్ 100 లేదా స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని ఈ సందర్భంగా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఈ ఆపరేషన్ ముస్కాన్-నకు జిల్లా నోడల్ అధికారిగా వ్యవహరిస్తున్న కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ గారి ఆధ్వర్యంలో ఆపరేషన్ ముస్కాన్-%శ×% బృందాలలో నియమింపబడిన పోలీస్ అధికారులు,సిబ్బంది మరియు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ,లేబర్ డిపార్ట్మెంట్ ,ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్,హెల్త్ డిపార్ట్మెంట్ మరియు వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో స్థానిక ప్రేమ ఫంక్షన్ హాలులో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. జిల్లాలో పలు హాట్ స్పాట్స్ ను గుర్తించి అక్కడ ప్రత్యేకంగా నిఘా ఉంచాలని ఈ సందర్భంగా డిఎస్పీ రెహమాన్ ముస్కాన్ అధికారులకు సూచించారు. గతంలో ఆపరేషన్ ముస్కాన్ ద్వారా రెస్క్యూ చేసిన పిల్లల యొక్క ప్రస్తుతం పరిస్థితి గురించి తెలుసుకోవాలని అన్నారు. బడికి వెళ్లకుండా చదువు మానేసి పనులు చేస్తున్న పిల్లలను గుర్తించి వారిని మరలా స్కూల్లో చేర్పించి విద్యావంతులుగా తీర్చిదిద్దాలని తెలిపారు. కిరాణషాపులలో, మెకానిక్ షాపులలో, హోటళ్లలో, ఇటుక బట్టీలలో,పౌల్ట్రీ ఫామ్ లలో,రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలు మరియు ఇతర ప్రదేశాలలో తప్పిపోయిన, వదిలివేయబడిన పిల్లలు బాలకార్మికులుగా పని చేస్తున్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం,లేదా వారిని సంరక్షణా గృహాలకు తరలించేలా చర్యలు తీసుకోవాల న్నారు. చిన్న పిల్లలతో ఎవరైనా బలవంతంగా బిక్షాటన మరియు వెట్టి చాకిరీ చేయిస్తున్నట్లు దృష్టికి వస్తే వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ అధికారి స్వర్ణలత లెనీనా,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,డీసీపీఓ హరి కుమారి,అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ షర్ఫుద్దీన్,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు,చైల్డ్ హెల్ప్ లైన్ కో-ఆర్డినేటర్ సందీప్ మరియు ఎస్సైలు రమాదేవి,విజయ కుమారి, ఏసోబు, సూర్యం మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపి రామ సహాయం సింప్లిసిటీ రోడ్డు పక్కన క్యాన్వాయ్ ఆపి టిఫిన్ చేసిన ఎంపి



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జూలై 1**
ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకుల జీవితం ఎంత విలాసవంతంగా ఉంటుందో మనకు తెలియంది కాదు కూర్చున్న చోటే కోరుకున్నవన్నీ సమకూరతాయి. వారి పర్యటనల సమయంలో కూడ మాములు హడావుడి ఉండదు పోలీసులు, భద్రతా సిబ్బంది, చుట్టు ఉండే అభిమానులతో హడావిడి కనిపిస్తుంది. కానీ ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాంరెడ్డి చాలా సింపుల్‌గా కనిపించారు. జోరుగా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్క చేయకుండా భద్రాద్రి జిల్లా లక్ష్మిదేవిపల్లి మండలంలో పర్యటించారు. ఇదే క్రమంలో గౌండ్ల రామవరం ప్రభుత్వ పాఠశాల ఎదురుగ ఓ పాకలో జయలక్ష్మి అనే మహిళా నిర్వహిస్తున్న టిఫిన్ సెంటర్ వద్ద తన కాన్వాయ్ ఆపి ఎలాంటి హడావుడి లేకుండా అక్కడ జయలక్ష్మి ఇచ్చిన గారెలు చెట్నీ వేసుకుని తిన్నారు. గారెలు చాలా బావున్నాయంటూ తన వెంట ఉన్నవారికి చెప్పారు. తన హొటల్‌కు వచ్చింది ఎంపి అని తెలుసుకున్న జయలక్ష్మి తాను మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ అభిమానినే అని తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలనీ కోరారు. అర్హులైన అందరికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేందుకు కృషి చేస్తున్నామని వచ్చే విడతలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యేలా చూస్తామని ఎంపి హామీ ఇవ్వడంతో జయలక్ష్మి సంతోషం వ్యక్తం చేశారు.

# స్థానిక సమరానికి సిద్ధం కండి

### కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఎంపి రామసహాయం పిలుపు

### సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించండి - లక్ష్మిదేవిపల్లి మండలంలో ఖమ్మం ఎంపి ఆర్ఆర్ఆర్ విస్తృత పర్యటన

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జులై 1**
కొత్తగూడెం లక్ష్మిదేవిపల్లి స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని ఖమ్మం ఎంపి రామ సహాయం రఘు రాంరెడ్డి కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. లక్ష్మిదేవిపల్లి మండలం బంగారు చెలక, మైలారం, గట్టుమల్ల, రేగళ్ల, లక్ష్మిదేవిపల్లి, చాతకొండ, సీతారాంపురం, తెలగరామవరం, హేమచంద్రాపురం ఉమ్మడి పంచాయతీల పరిధిలో స్థానిక నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘు రాంరెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్లమురళి, తూము చౌదరి, పెద్దబాబు లతో కలిసి పాల్గొన్నారు. కాంగ్రెస్ శ్రేణులు ఎంపి కి ఘన స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీ, వార్డు సభ్యులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని పేర్కొన్నారు. 10ఏళ్ళు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ నాయకులకు ఎలా బుద్ధి చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు సహకారం ఇచ్చారో అదే రీతిలో స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతు పలికిన వారిని గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.22వేల కోట్లతో రైతు భరోసాను అమలు చేసిందని, రూ. 12వేల కోట్లతో పేదలకు రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం సరఫరా చేస్తోందని, 55 లక్షల ఇండ్లకు ఉచిత కరెంట్ అందిస్తున్నామని, ఉచిత బస్సు పథకానికి 4 వేల కోట్లు ఖర్చు పెడుతున్నట్టు తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. గతంలో పదేళ్లు ఉన్న బీఆర్ఎస్ సర్కార్ హయాంలో చేసిందేమీ లేదని.. కుంగిన, కూలిన కాళేశ్వరం, దరిద్రమైన ధరణి మాత్రమే కనిపిస్తున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్, మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి గౌస్ పాషా, మాజీ పాక్స్ డైరెక్టర్ కూచిపూడి జగన్, ఐఎన్టీయూసి వైస్ ప్రెసిడెంట్స్ ఎండి రజాక్, పితాంబరం, రైల్వే బోర్డు మెంబెర్ శ్రీనివాస్ రెడ్డి, టెలికం బోర్డు సభ్యులు బోదాసు కనకరాజు, లక్ష్మిదేవిపల్లి మండల కాంగ్రెస్ నాయకులు వరుస నరసింహారావు, పెట్టి ఎంకన్న, పూసమ్ సత్యనారాయణ, బుర్ర శంకర్, పాయం లక్ష్మీనరసు, బరపాటి శ్రీను, పట్టాభి, రమణారెడ్డి, బట్టు రమేష్, నరేష్, దేవరగట్ల ప్రసాద్, కొంపల్లి వీరయ్య, దయ్యాల సమ్మయ్య, ఉబ్బని రాజు, వజ్జా చందు, బోయిన్పల్లి రాము, మైనార్టీ నాయకులు అయూబ్ ఖాన్, అప్సర్ ఖాన్, అంతడుపుల కృష్ణ, సూరిబాబు, జరీనా, రమ, కొత్తగూడెం కాంగ్రెస్ నాయకులు బాలపాసి, బాలిశెట్టి సుందర్ రాజ్, పోస్ట్ ఆఫీస్ శ్రీను, గొల్ల శ్రీను, యూత్ కాంగ్రెస్ నాయకులు తాటి పవన్, కసనబోయిన రామ్మూర్తి, మాజీ సర్పంచ్ లు చింతా సుజాత, బాధవత్ అనూష, పూనెం సంధ్య, పద్మ మరియు తదితరులు పాల్గొన్నారు.



# జడివానలో జననేతకు జన నిరాజనం

### ఎమ్మెల్యే వెంట పాల్గొన్న చైర్మెన్ బానోత్ రాంబాబు



**తొలిసమయం, ఇల్లందు.జులై, 01.**
ఇల్లందు మండలంలో పలు గ్రామాలలో తెలంగాణ రాష్ట ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇళ్ళ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఇల్లందు నియోజకవర్గం గౌరవ శాసన సభ్యులు కోరం కనకయ్య ,వారి వెంట పాల్గొన్న ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు ఈ కార్యక్రమంలో ఇల్లందు మండల పార్టీ అధ్యక్షులు పులి సైదులు,మాజీ వైస్ ఎంపిపి మండల రాము,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉఫాధ్యక్షుడు ఈసం లక్ష్మణ్,నాయకులు పూనెం సురేందర్,తాటి భిక్షం,కిన్నెర నర్సయ్య,బానోత్ శారద,మాడుగుల సాంబ మూర్తి,బోళ్ళ సూర్యం,చల్లా శ్రీనివాస్ రావు,చెన్నూరి క్రిష్ణ,చెన్నూరి శ్రీను,బండి ఆనంద్,శీవ,బానోత్ రమాదేవి,మంకిడి క్రిష్ణ,బానోత్ రమేష్,ఇస్లావత్ సతీష్,శ్రీను ,చంద్రశేఖర్, మోడం సంపత్,మోడం నవిన్,బానోత్ తులిశ్యా,సంపత్,ప్రవిణ్,కుంజా వసంతరావు తదితరులు పాల్గోన్నారు.

# జులై 9 సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

### గ్రామపంచాయతీలలో ఐ ఎఫ్ టి యు పోస్టర్ ఆవిష్కరణలు.



**తొలిసమయం, ఇల్లందు.జులై, 01.**
కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని,కనీస వేతనం నెలకు 26వేల రూపాయలు ఇవ్వాలని తదితర డిమాండ్స్ పరిష్కారానికి జులై 9న కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం ఇల్లెందు మండల పరిధిలోని రొంపేడు, మామిడిగూడెం, మిట్టపల్లి,రేపల్లెవాడ గ్రామపంచాయతీలలో పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ%డ% మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మండల గౌరవ అధ్యక్షులు రామళ్ల మోహన్ రావు,మండల కార్యదర్శి తొగర సామెల్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులను పర్మనెంట్ చేయాలని, వేతనాలను పెంచాలని,పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని,మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు సంపూర్ణంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల నాయకులు ఈసం అరుణ,బి.తిరుపతి, ప్రవీణ్ కుమార్, మంజి,డి.శ్రీను పుష్పరాజు,రాము లక్ష్మి,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కొమరారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను ఎమ్మెల్యే కోరం ఆకస్మిక తనిఖి



**తొలిసమయం, ఇల్లందు.జులై, 01.**
ఇందిరమ్మ ఇళ్ళ భూమి పూజ కార్యక్రమంలో భాగంగా కొమరారం వెళ్ళిన ఎమ్మెల్యే..ఆసుపత్రి వసతులు,సిబ్బంది కి సంబంధించిన వివరాల పై ఎమ్మెల్యే ఆరా..కొమరారం పరిధి ఆశా వర్కర్స్ తో ఎమ్మెల్యే మాటా మంతి...వర్షాకాలంలో ప్రభలే అంటూ వ్యాధుల నివారణకు సిద్ధంగా ఉండాలంటూ,అవసరమగు మందులు అందుబాటులో ఉంచాలి అంటూ సిబ్బందికి ఎమ్మెల్యే కోరం ఆదేశాలు..

# మున్నూరుకాపు నాయకుడిని మంత్రివర్గంలోకి తీసుకోవాలి: అపెక్స్ కౌన్సిల్ డిమాండ్



**తొలి సమయం వరంగల్ జూలై 1**
మున్నూరుకాపు నాయకుడిని వెంటనే మంత్రివర్గంలోకి తీసుకోవాలని, బీసీలకు 42% రిజర్వేషన్స్ అమలు పర్చాలని మున్నూరుకాపుల అత్యున్నత నిర్ణాయక మండలి అయిన అపెక్స్ కౌన్సిల్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేసింది.సంఘం గౌరవాధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అధ్యక్షతన సోమవారం రాత్రి జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశానికి ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, అపెక్స్ కౌన్సిల్ సభ్యులు వీ.ప్రకాష్,సీ.విఠల్, రౌతు కనకయ్య,బొంతు రాంమోహన్, మీసాల చంద్రయ్య, బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి తదితర ప్రముఖులు హాజరై పలు అంశాలపై సమాలోచనలు జరిపారు .రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో మున్నూరు కాపు నాయకుడు లేకపోవడం విచారకం మని,గతంలో ఏనాడు కూడా ఇటువంటి పరిస్థితి దాపురించలేదని సమావేశం ఆవేదన వ్యక్తం చేసింది.తమ సామాజిక వర్గానికి చెందిన నాయకుడిని వెంటనే మంత్రిమండలిలోకి తీసుకుని ప్రాధాన్యత కలిగిన శాఖను కేటాయించాలని, స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు విద్యా, ఉద్యోగ రంగాలలో 42% రిజర్వేషన్స్ అమలు చేయాల్సిందిగా కాంగ్రెస్ అధిష్టానాన్ని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మున్నూ రుకాపు ప్రముఖులు డిమాండ్ చేశారు.తమ సామాజిక వర్గానికి చెందిన అధికారులకు ఏ మాత్రం ప్రాధాన్యత లేని శాఖలిచ్చి ప్రభుత్వ పాలనకు దూరం పెట్టడమే కాక ఏసీబీ దాడులతో భయభ్రాంతులకు గురి చేయడాన్ని సమావేశం తప్పుబట్టింది.రాష్ట్ర జనాభాలో అత్యధిక సంఖ్యలో ఉన్న మున్నూరు కాపులను మరింత ఐక్యం చేస్తూ,చైతన్యపరుస్తూ సంఘాన్ని గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు బలోపేతం చేయాలని సమావేశంలో మాట్లాడిన వక్తలు అభిప్రాయపడ్డారు.ఇందులో భాగంగా రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహించాలని, హైదరాబాద్ నగరంలో భారీ బహిరంగ సభను జరపాలని,ఇతర బీసీ కులాల వారితో స్నేహం పెంచుకుంటూ రాజ్యాధికారం వైపు ముందుకు సాగాలని సమావేశం ఏకగ్రీవంగా నిర్ణయించింది.ఈ సందర్భంగా సంఘం నూతన అధ్యక్షుడు సర్దార్ పుటం పురుషోత్తమ రావు, ప్రధాన కార్యదర్శి పెద్ది పెంటయ్య, కోశాధికారి కంచె సత్యనారాయణ, కార్యనిర్వహక అధ్యక్షులు బుక్కా వేణుగోపాల్, డాక్టర్ జే.ఎన్.వెంకట్,చల్లా హరిశంకర్, మహిళా విభాగం అధ్యక్షురాలు బండి పద్మక్క, నాయకులు ఉప్పు రవీందర్,వాసాల వెంకటేశ్వర్లను శాలువాలతో, సత్కరించారు. సంఘం ఎన్నికలను పారదర్శకంగా, విజయవం తంగా నిర్వహించిన ఎన్నికల ప్రధానాధికారి జే.డీ. లక్ష్మీనారాయణ, అధికారులు మంగబాబు,ఎర్రా, నాగేంద్రబాబు, న్యాయ సలహాదార్లు లవంగాల అనిల్,ఊసా రఘులను సమావేశానికి హాజరైన వారంతా అభినందించారు.

# కాజీపేట బిల్డింగ్ పెయింటింగ్ మేస్త్రీస్, వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గా సిరిల్ లారెన్స్

**తొలి సమయం వరంగల్ జూలై 1**
కాజీపేట వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాజీపేట మండలం లో ది కాజీపేట బిల్డింగ్ పెయింటింగ్ మేస్త్రీస్, వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గా 47 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైసారపు సిరిల్ లారెన్స్ ని ఎన్నుకున్నట్లు ది కాజీపేట బిల్డింగ్ పెయింటింగ్ మేస్త్రీస్, వర్కర్స్ యూనియన్ నాయకులు తెలిపారు.ఈ సంధర్భంగా అధ్యక్షులు సిరిల్ లారెన్స్ మాట్లాడుతూ కాజీపేట లోనీ బిల్డింగ్ పెయింటింగ్ కార్మికులు అందరు కలిసి సిరిల్ లారెన్స్ ను అధ్యక్షులు గా ఎన్నుకున్నందుకు గాను అందరికి కృత్ఞతలు తెలిపారు. అలాగే ఎల్లవేళలా వారికి అందుబాటులో ఉంటూ కార్మికులైన (పెంటర్స్) మంచి, చెడు లలో పాలుపంచుకుంటాను అని అన్నారు.అంతేకాక కార్మికులకు ఎలాంటి ఆపదలు వచ్చిన ముందుంటానని, అలాగే ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి కార్మికుల సమస్యలను తీర్చేవిధంగా కృషి చేస్తానని సిరిల్ లారెన్స్ తెలిపారు.వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కార్మికులకు పెద్ద పీట వేస్తున్నారు, అందులో భాగంగా కాజీపేట లో ఉన్న కార్మికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కేవలం కార్మికుల కుటుంబాల కోసం నూతనంగా కమ్యూనిటీ హాల్ ను నిర్మించనున్నట్లు మే దే సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హామీ ఇచ్చిన సంగతి విధితమే అని అన్నారు.కాజీపేట లో కార్మికుల భవనం కూడా అతి త్వరలో శంకుస్థాపన కాబోతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ది కాజీపేట బిల్డింగ్ పెయింటింగ్ మేస్త్రీస్, వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గబ్బెట ఎల్లేష్, ప్రధాన కార్యదర్శి కనకం శివకుమార్,కోశాధికారి ఎస్ కె జలీల్, కీర్తి సురేష్,



ముఖ్య సలహాదారులు అలిబిలి భిక్షపతి, బస్కే రాజు,ఇనుగల సతీష్,బొల్లె శ్రీనివాస్, మరియు ఉపాధ్యక్షుడు దార్ల రాజ్ కుమార్, సంద్ర లాజర్, ఆవరి లక్ష్మణ్,సదిరం భిక్షపతి సిరిసిల్ల శ్రీనివాస్ సింగారపు రమేష్ మంద రాజ్ కుమార్ సాదినేని తిరుపతయ్య కనకం అనిల్ గళ్ళ రాజు గొర్రె దాసు తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు బీవీ పట్టాభిరామ్ తుదిశ్వాస విడిచారు

**తొలి సమయం వరంగల్ జూలై 1**
ఆయనకు గుండెపోటు రావడంతో కన్నుమూశారు. మానసిక వైద్యుడిగానూ పట్టాభిరామ్ ప్రసిద్ధి చెందారు. ఆయనకు భార్య జయ, కుమారుడు ప్రశాంత్ ఉన్నారు.అయితే,బీవీ పట్టాభిరామ్ భార్య కూడా వ్యక్తిత్వ వికాస నిపుణురాలిగా పేరుంది. ఇక, ఖైరతాబాద్‌లోని స్వగృహంలో ఆయన పార్థివదేహాన్ని ఉంచారు. బుధవారం నాడు ఉదయం 9 గంటల నుంచి అభిమానుల సందర్శనార్థం ఉంచనున్నారు. అలాగే, మధ్యాహ్నం 3 గంటలకు జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో అంత్యక్రియలు జరగనున్నాయి.అయితే, తూర్పుగోదావరి జిల్లాకు చెందిన "రావ్ సాహెబ్" భావరాజు సత్యనారాయణ సంతానంలోని 15 మందిలో బీవీ పట్టాభిరామ్ ఒకరు. కాకినాడలో ఉన్నత విద్య చదువుతున్న రోజుల్లో ఎంబేర్ రావు అనే



ఇంద్రజాలికుడి నుంచి ఆ విద్యను నేర్చుకుని ఆ తర్వాత హైదరా బాద్‌లోని ఆహార సంస్థలో ఉద్యోగం చేసే రోజుల్లోనూ సాధన చేసి1970 దశకం నాటికి ఇండిపెండెంట్ గా రెండు మూడు గంటల పాటు ప్రేక్షకులను కట్టిపడేసేలా ఇంద్రజాలం ప్రదర్శించే స్థాయికి బీవీ పట్టాభిరామ్ ఎదిగారు.

# వరల్డ్ బుక్ రికార్డు సాధించిన వేదార్థ్ వడ్లూరిని
# అభినందించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**తొలి సమయం వరంగల్ జూలై 1**
చిన్న వయసులోనే రచయితగా వరల్డ్ బుక్ రికార్డు సాధించిన వేదార్థ్ వడ్లూరిని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అభినందించారు. కరీంనగర్, హుజురాబాద్ కు చెందిన వేదార్థ్ వడ్లూరి 143 పేజీల స్కోరాబ్: లస్ట్రస్ లవ్ పుస్తకాన్ని రచించి వరల్డ్ బుక్ రికార్డు సాధించారు.మంగళవారం హన్మకొండ ఎంపీ క్యాంపు కార్యాలయంలో వరల్డ్ బుక్ రికార్డు సాధించిన వేదార్థ్ వడ్లూరిని ఎంపీ డా.కడియం కావ్య శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ చిన్న వయస్సులోనే, వేదార్త్ అసాధారణమైన కవితా ప్రతిభను ప్రదర్శించి, ప్రేమ యొక్క సారాన్ని సంగ్రహించి రాయడం గొప్ప విషయం అన్నారు.అతని రచన భావోద్వేగాలు,మానవ సంబంధాల అందాన్ని అన్వేషిస్తుందన్నారు. వేదార్త్ భాషపై పాండిత్యం మరియు పదాలు పాఠకులను మంత్రముగ్ధులను చేస్తుందన్నారు. ఇది ఔత్సాహిక కవులు మరియు రచయితలకు స్ఫూర్తిని స్తుందని పేర్కొన్నారు. జీవితంలో ఇంత చిన్న దశలో కవిత్వం పట్ల వేదార్త్ కు ఉన్న అంకితభావం అతనికి ఇంతటి గుర్తింపును సంపాదించిపెట్టిందని తెలిపారు. భవిష్యత్తులో గొప్ప రచయితగా మరింత పేరు ప్రఖ్యాతలు సాధించాలని వేదార్త్ ను ఎంపీ డా.కడియం కావ్య ప్రోత్సహించారు.

# సుజాతనగర్ మండలంలో సీపీఐ పార్టీ గ్రామ శాఖ సమావేశాలు

### ముఖ్య అతిథిగా విచ్చేసి,నూతన పార్టీ జెండా ఆవిష్కరించిన సీపీఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఎస్ కే సాబీర్ పాషా

**తొలి సమయంభద్రాద్రి కొత్తగూడెం జులై 1**



సుజాతనగర్ మండల పరిధిలోని సిరిపురం లో సుజాతనగర్ సీపీఐ మండల కార్యదర్శి భూక్య దస్రు అధ్యక్షతన నూతన గ్రామ శాఖ కమిటీ ని ఎన్నుకోవడం జరిగిందిసిరిపురం గ్రామ శాఖ సెక్రటరీ గా బొడ్డు కేశవరావు జాయింట్ సెక్రటరీగా మేరా మహేష్ కుమార్, చిట్లూరి కిషోర్,కత్తి వెంకన్న, సిరిగద్దె నవీన్ ను,గౌరవ సలహాదారులుగా తాళ్లూరి పాపారావు,గరుగుల నరసింహాస్వామి, గద్దం రాజేందర్, కసనబోయిన వెంకన్న ,యతం నర్సిరెడ్డి, రావిశెట్టి లక్ష్మయ్య, మడుగుల ముత్తశ్వరావు ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందిఈ యొక్క కార్యక్రమం లో సీపీఐ జిల్లా సమితి సభ్యులు, మండల సమితి సభ్యులు,సీపీఐ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతి

### ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలి ఎస్ ఐ రామకృష్ణ

### మాదక ద్రవ్యాల నివారణకు యువత కృషి చేయాలని - ఎస్ ఐ స్వప్న




**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం భద్రాచలం జులై 1**
భద్రాచలం మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ షాజ్ బ్లడ్ ఆర్గనైజేషన్, శ్రీ సీతారామ ఆటో అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు రామాలయం ప్రాంతం లో మాదక ద్రవ్యాల పై అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగినది. ఈ అవగాహన సదస్సులో ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతి , పట్టణ ఎస్ఐలు రామకృష్ణ , స్వప్నలు మాట్లాడుతూ మాదకద్రవ్యాలు యువతను , ప్రజల జీవితాలను నాశనం చేస్తాయని, వాటిని దరిచేరనీయవద్దని అన్నారు.మాదక ద్రవ్యాల మత్తులో పడి మీ ఆరోగ్యాలను జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరారు.మాదక ద్రవ్యాలను నిర్మూలించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు .మాదకద్రవ్యాల మత్తులో యువత పడరాదని, అక్రమ రవాణా అరికట్టడానికి బాధ్యత చేపట్టాలని వారు సూచించారు. అలాగే సమాజం పట్ల ప్రతి ఒక్కరు కూడా బాధ్యతగా నడవాలని కోరారు.మాదకద్రవ్యాల మత్తులో యువత పడరాదని, అక్రమ రవాణా అరికట్టడానికి ప్రతీ ఒక్కరు బాధ్యత చేపట్టాలని ఆయన సూచించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా అమ్మకం తెలిసిన యెడల పోలీస్ శాఖకు సంవత్సరం ఇవ్వాలని కోరారు.ప్రతి ఒక్క డ్రైవర్ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కొప్పుల.మురళి, షాజ్ బ్లడ్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు మహ్మద్ సింద, శ్రీ సీతారామ ఆటో అసోసియేషన్ అధ్యక్షులు రాయల.శ్రీను , రామ్మూర్తి, రాంబాబు ఆటో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు

# ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు బీవీ పట్టాభిరామ్ మృతి

**తొలి సమయం మహబూబాబాద్ జులై 1:**



ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు బీవీ పట్టాభిరామ్ మృతి చెందారు ఆయనకు గుండెపోటు రావడంతో కన్నుమూశారు. మానసిక వైద్యుడిగానూ పట్టాభిరామ్ ప్రసిద్ధి చెందారు. ఆయనకు భార్య జయ, కుమారుడు ప్రశాంత్ ఉన్నారు. అయితే, బీవీ పట్టాభిరామ్ భార్య కూడా వ్యక్తిత్వ వికాస నిపుణురాలిగా పేరుంది. ఇక, ఖైరతాబాద్‌లోని స్వగృహంలో ఆయన పార్థివదేహాన్ని ఉంచారు.లి బుధవారం నాడు ఉదయం 9 గంటల నుంచి అభిమానుల సందర్శనార్థం ఉంచనున్నారు. అలాగే, మధ్యాహ్నం 3 గంటలకు జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో అంత్యక్రియలు జరగనున్నాయి.అయితే, తూర్పుగోదావరి జిల్లాకు చెందిన రావ్ సాహెబ భావరాజు సత్యనారాయణ సంతానంలోని 15 మందిలో బీవీ పట్టాభిరామ్ ఒకరు.కాకినాడలో ఉన్నత విద్య చదువుతున్న రోజుల్లో ఎంబేర్ రావు అనే ఇంద్రజాలికుడి నుంచి ఆ విద్యను నేర్చుకుని.. ఆ తర్వాత హైదరాబాద్‌లోని ఆహార సంస్థలో ఉద్యోగం చేసే రోజుల్లోనూ సాధన చేసి.. 1970 దశకం నాటికి ఇండిపెండెంట్ గా రెండుమూడు గంటల పాటు ప్రేక్షకులను కట్టిపడేసేలా ఇంద్రజాలం ప్రదర్శించే స్థాయికి బీవీ పట్టాభిరామ్ ఎదిగారు.


## యువజన కాంగ్రెస్ కొండా యువసేన నాయకులు సిలివేర్ అనిల్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు



**తొలి సమయం వరంగల్ జూలై 1**

ఈరోజు కామేపల్లి మండలం ఖమ్మం జిల్లా పాత లింగాల గ్రామంలో బొంకురి హరీష్ తరుణ దంపతుల కుమార్తె రితిక జన్మదిన వేడుకల్లో పాల్గొన్న యువజన కాంగ్రెస్ కొండా యువసేన నాయకులు సిలివేర్ అనిల్ కామేపల్లి మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిలివేర్ లక్ష్మీనారాయణ పాత లింగాల గ్రామ కాంగ్రెస్ నాయకులు గుడిమెట్ల భాస్కర్ సిలివేర్ సైదులు గోపి యుగంధర్ షేక్ పాషా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## స్త్రీలు మరియు పిల్లలలో రక్తహీనత సమస్యకు చాలా సింపుల్ అండ్ ఎఫెక్టివ్ చిట్కా పుల్ల మామిడికాయ పొడి




**తొలి సమయం వరంగల్ జూలై 1**

రెండు లేదా మూడు పుల్లటి పచ్చి మామిడికాయలు తీసుకుని అందులో పిక్కను వేరుచేసి వాటిని కొద్దిసేపు ఎండలో మరియు కొద్దిసేపు నీడలో అలా పూర్తిగా ఎండే వరకు ఎండబెట్టండి.అలా ఎండబెట్టిన తర్వాత వాటిని మిక్సీలో వేసి మెత్తగా నూరుకోండి. అలా వచ్చిన మిశ్రమాన్ని ఒక గాజు సీసాలో గాలి వెళ్లకుండా భద్రపరచుకోండి.తీసుకునే విధానంప్రతిరోజు తెల్లవారుజామున పరికడుపున ఒక అర టీ స్పూన్ మామిడికాయ పొడిని తీసుకొని ఒక గ్లాస్ గోరువెచ్చని నీటిలో తీసుకోండి. ఇలా క్రమం తప్పకుండా 40 రోజులు పాటించండి.ఇలా చేయడంవల్ల మీకు రక్తహీనత సమస్య నుండి మీకు ఉపశమనం లభిస్తుంది.ఇటువంటి మరెన్నో ఆరోగ్యకరమైనవిషయాలు ఆయుర్వేద చిట్కాలు స్వయంగా మీ వాట్సాప్ లో పొందాలి అంటే మా యొక్క వాట్సాప్ గ్రూప్ లింకును క్లిక్ చేసి జాయిన్ %https://chat.whatsapp.com/KSwftKLqvmSFTjWaSWFrZu%MT €jáTT'sÇ<Š yîÕ<ŠT«\T,%Dr.Shiva Shankar

## కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణంపై కేంద్రంపై ఒత్తిడి తెద్దాం

**ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం భాస్కర్**

**ఎంపీ వద్దిరాజు రవిచంద్ర హైదరాబాద్లోని నివాసంలో సోమవారం రోజున ఆయన ఎంపీతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు**



**తొలి సమయం వరంగల్ జూలై 1**

కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు నిర్మాణ పనుల్లో వేగం పెరిగేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేచ్చేలా పార్టీ పరంగా పోరాడాలని సూచించారు. ఉమ్మడి ఓరుగల్లు ప్రజల 40 ఏళ్ల కలను సహకారం చేసేందుకు కృషి చేద్దామని అన్నారు.స్థానిక నిరుద్యోగులకే ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కృషి చేద్దామని తెలిపారు.ఉమ్మడి వరంగల్ జిల్లాకు దక్కాల్సిన విభజన చట్ట హామీల సాధనకై కలిసి ఉద్యమిద్దామని కోరారు.కేంద్రీయ విద్యాసంస్థలు ఉమ్మడి వరంగల్ జిల్లాలో నెలకొల్పేలా బీజే పీ ప్రభుత్వంపై పోరాడుదాం అని సూచించారు.మామునూరు ఎయిర్పోర్ట్ నిర్మాణం విషయమై కేంద్రం వేగంగా చర్యలు చేపట్టేలా ఒత్తిడి తెద్దామని ఇందుకోసం అవసరమైన కార్యాచరణకు సైతం సిద్ధమవుదామని,చర్చించుకున్నరు.ఈ సందర్భంగా కాజీపేట మండలం కడిపికొండ గ్రామ ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ఎంపీ లాండ్స్ నిధులు కేటాయించాలని కోరారు.

# వరంగల్ తూర్పు ఎమ్మెల్యే కొండా సురేఖని అన్హారాలిగా ప్రకటించాలి

**రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు ఫిర్యాదు చేసిన వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపుని నరేందర్**



**తొలి సమయం వరంగల్ జూలై 1**

ఈరోజు హైదరాబాదులోని రాష్ట్ర ఎన్నికల కార్యాలయంలో రాష్ట్ర ఎన్నికల ఉప ప్రధాన అధికారి హరి సింగ్ కు కొద్ది రోజుల క్రితం కొండ మురళి చేసిన వాక్యాలు గత ఎన్నికల్లో 70 కోట్లు ఖర్చు చేశాను అని చెప్పడం పూర్తిగా రాజ్యాంగాన్ని అవమానపరచడం మరియు కొండా సురేఖ ఎమ్మెల్యే పదవిలో కొనసాగడం పూర్తిగా అనైతికం కావున ఇట్టి విషయంపై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి హరి సింగ్ కు ఫిర్యాదు చేసిన వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ మరియు బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు బి ఆర్ ఎస్ పార్టీ లీగల్ కన్వీనర్ భరత్ కుమార్ మరియు విద్యార్థి నాయకులు మరియు మాజీ తెలంగాణ రాష్ట్ర టెక్నికల్ మరియు కమ్యూనికేషన్ చైర్మన్ రాకేష్అనంతరం నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ కొండా మురళి ఎన్నికల కోసం 70 కోట్లు ఖర్చు చేశానని చెప్పడం అనేది చాలా తీవ్రమైన అంశం.ఇది దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించే విధంగా ఉంది. ఒక అభ్యర్థి వ్యక్తిగతంగా కోట్ల రూపాయలు ఖర్చు చేయడం ఎన్నికల నియమ నిబంధనలకు విరుద్ధమే కాకుండా, ఎన్నికల లోపాలను ఎత్తిచూపే అంశం కూడా.ఇది ఓటర్లను ప్రలోభపెట్టడం, డబ్బుతో ఓట్లు కొనడం వంటి అంశాలకే సంకేతంగా కనిపిస్తోంది.ఈ వ్యాఖ్య ద్వారా ప్రజలకు అసలైన సేవ చేయాలనే లక్ష్యం కాదని, పదవి కోసం డబ్బును పెట్టుబడిగా చూస్తున్న మెంటాలిటీ స్పష్టమవుతోంది.ఈ తరహా వ్యాఖ్యలు ఎలక్షన్ కమిషన్ దృష్టికి తీసుకెళ్ళి,న్యాయ ప్రక్రియ ద్వారా విచారణ జరిపించాలి. ప్రజాస్వా మ్యంలో ఈ రకమైన డబ్బు రాజకీయాలను ఖండించాలి మరియు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని తెలియజేయడం జరిగినది.

# బాధలు తీర్చే దైవం బల్కంపేట ఎల్లమ్మ

**అమ్మవారికి కళ్యాణానికి పట్టువస్త్రాలు సమర్పించడం నా అదృష్టం**

**రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వెల్లడి**

**తొలి సమయం వరంగల్ జూలై 1**

హైదరాబాద్ ప్రజల బాధలు తీర్చే దైవం బల్కంపేట ఎల్లమ్మ అని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ వెల్లడించారు. ఆషాఢ మాసంలో హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో బోనాల సందడి ఉంటుందని గుర్తు చేశారు. బోనం అంటే భోజనమని గతంలో ఇక్కడ ఒక మహమ్మారి విభృంజిస్తున్న సమయంలో బోనాల సంస్కృతి వచ్చిందని అది ఇక్కడి ప్రజల నమ్మకం అని మంత్రి చెప్పారు. హైదరాబాద్ మహా నగరంలో విపత్తు వచ్చి వందల మంది చనిపోతున్నప్పుడు బల్కంపేట ఎల్లమ్మ తల్లి రక్షణగా ఎందరో ప్రాణాలు కాపాడిందని గుర్తు చేశారు. బోనాల పండగ ఇక్కడి ప్రజలకు ఒక గొప్ప వేడుకగా మారిందన్నారు. ఈసారి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రజా ప్రభుత్వం రూ. 20 కోట్లు కేటాయించి, ఎక్కడా ఎటువంటి ఇబ్బంది రాకుండా చూసిందన్నారు. ప్రతి సంవత్సరం లక్షలాది మంది భక్తులు అమ్మవారి దర్శనానికి వస్తున్నారని అందుకోసం సకల ఏర్పాట్లు చేసినట్లు గుర్తు చేశారు. ఈరోజు బల్కంపేట శ్రీ రేణుకా ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణం భక్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా జరిగిందని. రాష్ట్ర ప్రభుత్వం పక్షాన అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించే అవకాశం తనకి రావడం చాలా అదృష్టంగా ఉందన్నారు.అమ్మవారి కళ్యాణం సందర్భంగా రాష్ట్రమంతా మంచి వర్షాలు పాడి పంటకు ఆరోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్టు దేవాదాయ శాఖ మంత్రి సురేఖ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో



హైదరాబాద్ ఇన్చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం షరతులు తెలంగాణ ప్రభుత్వం సవరించాలి

**సంఘీ ఎలేందర్ దళిత హక్కుల పోరాట సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులు**



**తొలి సమయం వరంగల్ జూలై 1**

వరంగల్ తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులు సంఘీ ఎలేందర్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవికి తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం 2023 సంవత్సరంలో అధికారంలోకి వచ్చినంక కొంతమంది బడుగు బలహీన వర్గాల ప్రజలు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది మాకు ఇందిరమ్మ పథకం ద్వారా ఇండ్లకు బిల్లులు వస్తాయని తమ వద్ద డబ్బులు ఉంటే ఖర్చు అయితావి అనే ఉద్దేశంతో వారికున్న స్థలాలలో బెడ్ లెవల్ వరకు నిర్మాణాలు చేసుకోవడం జరిగింది కానీ ఇప్పుడు అధికారులు వచ్చి మీ స్థలాలలో బెడ్ లెవెల్ వరకు నిర్మాణాలు చేయడం వలన ఇట్టి నిర్మాణాలను కూలగొట్టితేనే మీకు ఇందిరమ్మ బిల్లు వర్తించునని తెలియజేయడం జరుగుతుంది కానీ ఇందిరమ్మ రాజ్యం వస్తే ఇల్లులు వస్తాయి అనే ఆశతో కట్టుకున్న బిస్మిట్లను కులా గొట్టుకో లేకుండా ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే ఐదు లక్షల రూపాయలు సరిపోతాయో సరిపోవో అనే ఉద్దేశంతోటి సతమతమవుతున్నారు కావున తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి వెంటనే ఇందిరమ్మ ఇండ్ల షరతులను సవరించి ఇందిరమ్మ ఇండ్ల పథకంలో బెడ్ లెవెల్ వరకు నిర్మించుకున్న వారికి పథకం వర్తించేలా చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది పాల్గొన్న దళిత హక్కుల పోరాట సమితి హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి రోంటాల దేవా మరియు రాచర్ల రాజేందర్, ఠాకూర్ సునీత, వేల్పుకొండ నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం

# డిఫాల్టర్ రైస్ మిల్స్, రేషన్ కార్డులు పంపిణీ

**- ,భూభారతి దరఖాస్తు పరిష్కారం- వన మహోత్సవం ఏర్పాట్ల పై తహసిల్దార్లు,డి**

**- ఎంసివిల్ సప్లయి,డిసిఎస్ఓ లతో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**- అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి లు సమీక్ష సమావేశం నిర్వహించడమైనది**




**తొలి సమయం వరంగల్ జూలై 1**

ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మండలంలో ఉన్న డిఫాల్టర్ రైస్ మిల్లర్ల జాబితాను సిద్ధం చేయాలని,సంబంధిత మిల్లర్ల పై రీవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారంగా చర్యలు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామసభలు, మీ సేవ కేంద్రాల ద్వారా స్వీకరించిన కొత్త రేషన్ కార్డుల దరఖాస్తుల వెరిఫికేషన్ వేగవంతం చేయాలని,రేషన్ కార్డుల్లో నెంబర్ యాడ్ చేయుట అంశాలపై పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.రేషన్ షాప్ ల ఖాళీల భర్తీ కై ప్రభుత్వ నిబంధానల మేరకు ఖాళీలను భర్తీ చేయుటకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆర్డీవోలను ఆదేశించారు.రేషన్ కార్డు లబ్ధిదారులలో డెత్ కేసులు ఉన్నట్లయితే గ్రామపంచాయతీల నుండి నివేదికలు సేకరించి వాటిని పర్యవేక్షించి పరిశీలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.భూభారతి ధరకాస్తు పరిష్కారం పై సంబంధిత తాసిల్దార్లతో మాట్లాడుతూ వివిధ మండలాలలో రెవెన్యూ సదస్సుల నిర్వహణలో సేకరించిన దరఖాస్తుల ఆన్లైన్ నమోదు పనులు వేగవంతం చేయాలని సంబంధిత తాహాసిల్దార్లను ఆదేశించారు.జిల్లాలో మహిళా శక్తి స్వయం సహాయక బృందాల ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటు కల్పించే ఉద్దేశ్యంతో మహిళా పెట్రోల్ బంక్ స్థాపనకు ప్రభుత్వ స్థలాలను గుర్తించి నివేదికలు సమర్పించాలని తహసిల్దారులను ఆదేశించారు.పీఎం కుసుమ ప్రాజెక్ట్ కింద సోలార్ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా విరివిగా మొక్కలు నాటేందుకు ఒక్కొక్క మండలానికి 5 ఎకరాల చొప్పున ప్రభుత్వ స్థలాన్ని సేకరించి గ్రీనరీ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమీక్షలో వరంగల్ ,నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, డీసిఎస్ఓ కిష్టయ్య,డి ఎం సివిల్ సప్లయ్ సంధ్యారాణి, సంబంధిత మండలాల తహసీల్దార్లు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101

# ప్రజలతో సత్సంబంధాలు కొనసాగించాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్








**తొలి సమయం వరంగల్ జూలై 1**
నేరాల నియంత్రణతో పాటు, నేరస్థులను పట్టుకోవడంలో పోలీస్ అధికారులు ప్రజలతో సత్సంబంధాలు ఏర్పాటు చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు పిలుపు నిచ్చారు. జూన్ నెల సంబంధించి నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ కమిషనరేట్ కార్యాలయములో నిర్వహించారు. వరంగల్ కమిషనరేట్ చెందిన పోలీస్ అధికారులు పాల్గోన్న ఈ సమీక్షా సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా సుధీర్ఘ కాలంగా పెండిరగ్‌లో వున్న కేసులను సమీక్ష జరపడంతో పాటు పెండింగ్‌కు గల కారణాలను పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకోవడంతో పాటు కేసుల పరిష్కారం కోసం అధికారులు తీసుకోవాల్సిన చర్యలను పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నేరాల నియంత్రణకై అర్బన్, మున్సిపల్, గ్రామ స్థాయిల్లోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో విలేజ్ పోలీస్ ఆఫీసర్‌ను ఏర్పాటు చేయాలని, ప్రతి వి.పి.ఓ వద్ద, నేరాల నియంత్రణకు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇక ఉదయం 6గంటల వరకు పెట్రొలింగ్ కొనసాగించాలని, అలాగే పెట్రోలింగ్ నిర్వహించ

# ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలు రద్దు అయోమయంలో లబ్ధిదారులు

**తొలి సమయం వరంగల్ జూలై 1**
ముందే చెబితే ఉన్న ఇంటిని కూల్చేవాళ్లం కాదంటూ ఆగ్రహం రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ప్రొసీడింగ్ కాపీలను రద్దు చేసిన అధికారులు.ఉన్న ఇల్లు కూల్చుకోని, బేస్మెంట్ వరకు పిల్లర్లు నిర్మించిన తరువాత ఇల్లు రద్దు చేయడంతో అయోమయంలో లబ్ధిదారులు20 ఏళ్ల కింద ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నుండి ఇంటి నిర్మాణానికి డబ్బులు తీసుకున్నారని కొన్ని, సిమెంట్ బస్తాలు తీసుకున్నారని మరికొన్ని ప్రొసీడింగ్ కాపీలను రద్దు చేసిన సంబందిత అధికారులుకరీంనగర్ జిల్లా వీణవంకకు చెందిన మారం లక్ష్మీ- బుచ్చయ్య దంపతులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవడంతో, తమకున్న రేకుల షెడ్డుని కూల్చి, బేస్మెంట్ వరకు పిల్లర్లు నిర్మించిన దంపతులు,నిర్మాణ పనులు జరుగుతుండగా కార్యదర్శి వచ్చి,మీరు గతంలో ఇందిరమ్మ ఇంటి కోసం డబ్బులు, సిమెంట్ బస్తాలు తీసుకున్నారని, ఇప్పుడు బిల్లులు రావని తెలపడంతో విస్తుపోయిన లబ్ధిదారులు.కేవలం వీణవంకలోనే 36 మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అవ్వగా, 11 మందికి



బిల్లులు రావని చెప్పారని, ముందే చెప్పి ఉంటే ఉన్న ఇంటిని కూల్చేవాళ్లం కాదని ఆవేదన వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

## పజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం ద్వారా

## వైద్యవృత్తికి న్యాయం చేకూర్చడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిస్




**తొలి సమయం వరంగల్ జూలై 1**
బి ఎస్ రాయ్ వైద్యరంగంలో చేసిన సేవలు గుర్తుగా జుల్కె 1న భారతదేశంలో డాక్టర్స్ డే నిర్వహించుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో డాక్టర్స్ డే పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని జ్యోతి ప్రజలను చేసి కలెక్టర్ ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా హాజరు అయ్యి జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా వైద్య అధికారులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేసినారు. ప్రతి పేదవాడికి వైద్యం అందాలని మరియు ఆరోగ్య తెలంగాణ దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, తాను కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం అయ్యానని ,ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ అయ్యేవిధంగా ప్రతి ఒక్క గర్భిణీ స్త్రీని ప్రోత్సహించాలని కోరినారు. ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలు వినియోగిం చుకోవాలని ,ప్రతి వైద్యుడు అంకితభావంతో ప్రజలకు మెరుగు మెరుగైన సేవలు అందించాలన్నారు .అడిషనల్ కలెక్టర్ శ్రీ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కరోనా సమయంలో డాక్టర్ల యొక్క సేవలు మరువలేనివని అందరికీ జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసినారు.కాకతీయ వైద్య కళాశాల ప్రిన్సిపల్ కె. రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.సి రాయ్ సేవలు మర్చిపో లేవని, ప్రతి పేదవానికి వైద్య సేవలు అందాలని, ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగంలో ఎన్నో మార్పులు తీసుకొస్తునది తెలియజేశారు.జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ అక్కయ్య మాట్లాడుతూ అందరం కలిసికట్టుగా,సమన్వయం తో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిద్దామని, ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించే లా, నమ్మకం కలిగేలా ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు.జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్యని, కాకతీయ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కె రామ్కుమార్ రెడ్డిని, అడిషనల్ వైద్య అధికారిడాక్టర్ టి.మద మోహన్ రావుని, జిల్లా ఇమ్యూనిజషన్ అధికారి డాక్టర్ మహేందర్ ని, జిల్లా క్షయ వ్యాధి నివారణాధికారి డాక్టర్ హిమబిందుని, ప్రోగ్రామ్ అధికారి ఎం సి హెచ్ డాక్టర్ మంజులని,ప్రోగ్రామ్ ఆఫీసర్ ఇన్ సిడి డాక్టర్ అహ్మద్ ని,జిల్లా కలెక్టర్ శాలువాతో సన్మానించడం జరిగినది.హన్మకొండ జిల్లాలో పనిచేస్తున్నటు వంటి వైద్యులలో హాస్టల్స్ మరి స్కూల్స్ సందర్శన ఎక్కువ చేసిన డాక్టర్స్ ని మరియు ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం లో టిడి అస్వ్ అందుబాటులో ఉంచినటువంటి మరియు అత్యధిక సంఖ్యలో ఇంజక్షన్లు ఇచ్చినటువంటి ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరాల కు ప్రశంసా పత్రాల ప్రధానం చేయడం జరిగింది.వైద్యుల క్రీడాఉత్సవాలలో బహుమతులు పొందిన వైద్యులకు ప్రశంస పత్రము,కప్ బహుకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, బస్తీ, పల్లె దవాఖాన వైద్యాధికారులు, ఆర్ బి ఎస్ కె వైద్యాధికారులు, అడ్మినిస్ట్రేటివ్ అధికారి శ్రీ కోలా రాజేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కేజీబీవీ, ఇందిరమ్మ ఇండ్లు, నర్సరీని పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**తొలి సమయం వరంగల్ జూలై 1**
హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం తిరుమలగిరిలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, ఇందిరమ్మ ఇండ్లు, నర్సరీని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మంగళవారం పరిశీలించారు.ఈ గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు చేపట్టిన నిర్మాణ పనులను పరిశీలించారు. సరిత అనే లబ్ధిదారుతో కలెక్టర్ మాట్లాడారు. ఏం పనులు చేస్తుంటారని కలెక్టర్ అడుగగా సరిత దంపతులు తాము వ్యవసాయం చేస్తామని సమాధానమి చ్చారు. రైతు భరోసా జమ అయ్యిందా అని కలెక్టర్ అడుగగా రైతు భరోసా జమ అయినట్లు తెలిపారు. ఈ గ్రామంలో ఎంతమందికి ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయని అడిగి తెలుస ుకున్నారు. ఇంటి నిర్మాణానికి మేస్త్రి ఎంత తీసుకుంటున్నారని, ఇసుక కంకర, తదితర మెటీరియల్ను ఎక్కడినుండి తెచ్చుకుంటున్నారని కలెక్టర్ లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామపంచాయతీ నర్సరీని కలెక్టర్ సందర్శించారు. నర్సరీలో పెంచుతున్న మొక్కలను పరిశీలించారు. ఏ ఏ రకాల మొక్కలను పెంచుతున్నారని, నర్సరీలో ఎన్ని మొక్కలు ఉన్నాయని కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం( కేజీబీవీ)ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. విద్యాలయంలోని ప్రిన్సిపల్ రూమ్, లైబ్రరీ, స్టోర్ రూమ్, డార్మెట్రీ, టాయిలెట్స్, తరగతి గదులు, డైనింగ్ హాల్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పదో తరగతి విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడారు. ఏవైనా సమస్యలు ఉన్నాయా అని కలెక్టర్ విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులతో కలిసి జిల్లా కలెక్టర్ భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, స్థానిక తహసిల్దార్ జగన్ మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఎంఈఓ విజయ్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ ఆత్మకూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన పలు వివరాలను డాక్టర్ చైతన్య అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది, మందులు, ఓపి సేవలను గురించి వైద్యులను కలెక్టరు అడిగి తెలుసుకున్నారు.

# వీడియో జర్నలిస్టు హరిని రాం ప్రసాద్ మృతికి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సంతాపం

**తొలి సమయం వరంగల్ జూలై 1**



హనుమకొండ: ప్రముఖ వీడియో జర్నలిస్టు హరిని శ్రీ రాం ప్రసాద్ ఆకస్మిక మృతిపై వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సంతాపం తెలిపారు.రామ్ ప్రసాద్ జర్నలిజం రంగంలో, ముఖ్యంగా తెలంగాణ ఉద్యమంలో విజువల్ మీడియా సాక్ష్యాల రూపకల్పనలో విశేష సేవలు అందించారని,ఆయన కష్టసాధ్యమైన పనితనం మిగిలిన మీడియా ప్రాజెక్టులకు ఆదర్శంగా నిలుస్తుందని ఎమ్మెల్యే అన్నారు.రాం ప్రసాద్ కుటుంబానికి ఎమ్మెల్యే నాయిని ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ,వారు ఎదుర్కొంటున్న ఆర్థిక, మానసిక ఒత్తిడిలో ప్రభుత్వం తరఫున తనవంతు సహాయాన్ని అందిస్తానని చెప్పారు.రాం ప్రసాద్ కుటుంబానికి అండగ ఉంటానన్నారు.

# నిషేధిత దగ్గు మందులు విక్రయిస్తున్న మెడికల్ షాపులో పోలీస్ తనిఖీలు



**తొలి సమయం వరంగల్ జూలై 1**
వరంగల్ పోలీస్ కమిషనరేట్ డ్రగ్ కంట్రోల్ టీం అందిన సమాచారం మేరకు ఈరోజు పోలీసులు స్థానిక డ్రగ్ అధికారి కిరణ్ తో రంగశాయి పేట లోని ఆయుష్ మందుల షాపులో విస్తృతమైన తనిఖీలు చేయగా మత్తు కలిగించే ప్రభుత్వ నిషేధిత దగ్గు మందులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులు పెద్ద ఎత్తున నిషేధిత దగ్గు మందులను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసారు. ఈ తనిఖీల్లో ఆర్. ఐ శివ కేశవులు, ఆర్. ఎస్. ఐ మనోజ్, పూర్ణ, నాగరాజు తో యాంటీ డ్రగ్స్ కంట్రోల్ వింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సభను విజయవంతం చేయాలి

## మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి



**తొలి సమయం వరంగల్ జూలై 1**
ఈనెల 4న గ్రామస్థాయి నేతలతో హైదరాబాద్ లోని ఎల్బి స్టేడియంలో ఏర్పాటు చేయబోయే బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు పిలుపునిచ్చారు.ఈరోజు వరంగల్ తూర్పు నియోజకవర్గం ఓ సిటీ లోని క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి మాట్లాడుతూ గ్రామస్థాయి మరియు డివిజన్ స్థాయి కార్యకర్తలతో నేరుగా మాట్లాడాలని ఆలోచనతో నిర్వహించ తలపెట్టిన సభకు ఎఐసిసి అధ్యక్షుడు శ్రీ మల్లికార్జున్ ఖర్గే ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారని, ఆ సభను విజయవంతం చేయాలని నాయకులకు మరియు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో వరంగల్ పార్లమెంటు అసెంబ్లీ నియోజకవర్గానికి ఇన్చార్జిలుగా నియమితులైన టి.పి.సి.సి. ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ, టిపిసిసి ప్రధాన కార్యదర్శులు దుద్దిళ్ల శ్రీనుబాబు, పల్లె శ్రీనివాస్ గౌడ్,మోత్కూరి ధర్మారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్పొరేటర్లు , కాంటెస్టెడ్ కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ నాయకులు కొండ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని ఆరోగ్య కేంద్రాలలో ఓఆర్ఎస్ డిపోలను పెట్టాలి

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అన్న ప్రసన్న కుమారి

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,, జులై 1:**అన్ని ఆరోగ్య కేంద్రాలలో ఓ ఆర్ ఎస్ డిపోలను ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి అన్నా ప్రసన్నకుమారి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బంది సమావేశంలో మాట్లాడారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో పనిచేయుచున్న వైద్య అధికారులకు సమగ్ర జిల్లా అధికారుల కార్యాలయ సముదాయం లోని మినీ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం ను నిర్వహించారు.అన్ని ఆరోగ్య కేంద్రాలలో, ఆరోగ్య కార్య కర్త వద్ద, ఆశ వద్ద, అంగన్వాడీ కేంద్రాల వద్ద, గ్రామ పంచాయితీలలో, ఇతర కార్యాలయాలలో ఓ ఆర్ ఎస్ డిపోలను పెట్టాలి అని అన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరగాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ - ఆత్మకూరు మండలం అక్కంపేటలోని**

**అంగన్వాడి కేంద్రం, ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సందర్శించిన జిల్లా కలెక్టర్**



**తొలి సమయం వరంగల్ జూలై 1**

హనుమకొండ ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువ సంఖ్యలో విద్యార్థుల నమోదు పెరిగే విధంగా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.మంగళవారం ఆత్మకూరు మండలం అక్కంపేటలోని అంగన్వాడీ కేంద్రం, పీఎంశ్రీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ పాఠశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు.ముందుగా అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ అంగన్వాడీ కేంద్రానికి వచ్చిన చిన్నారుల అభ్యసన విధానం గురించి అంగన్వాడీ టీచర్ ను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రానికి సంబంధించి రికార్డులను గురించి విచారించారు. అనం తరం ప్రాథమిక పాఠశాలను సందర్శించి ఒకటి, రెండు, ఐదవ తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్ ఇచ్చారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఎఫ్ఆర్ఎస్ ద్వారా అటెండెన్స్ తీసుకుంటున్న విధానం గురించి పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు సంబంధించి కే స్టడీ నమోదు చేస్తున్నారా అని ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కిచెన్ షెడ్ ను పరిశీలించి విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి ఏం వండుతున్నారు అని వంట నిర్వాహకురాలిని అడిగి తెలుసుకున్నారు. స్థానికులు తమ కాలనీకి రోడ్డు వేయించాలని కలెక్టర్ ను కోరగా పంచాయతీ కార్యదర్శి కి ప్రతిపాదనలు అందజేయాలని సూచించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులతో కలెక్టర్ సంభాషించారు. ఎంతమంది విద్యార్థులు పాఠశాలకు వచ్చారని, ఫేషియల్ అటెండెన్స్ తీసుకున్నారా అని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా పరిషత్ పాఠశాలకు సంబంధించిన భవనం గురించి ఆరా తీసిన కలెక్టర్ ప్రాథమిక పాఠశాలకు ఆ పాఠశాల భవనాన్ని ఇవ్వాలని సూచించారు. డైనింగ్ హాలులో ఉన్నత పాఠశాల విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజనం సిద్ధం చేస్తుండగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నారా అని కలెక్టర్ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ విద్యార్థుల ఫేషియల్ అటెండెన్స్ ను తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలన్నారు. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధను తీసుకోవాలని, కేస్ స్టడీని నమోదు చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరగాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, ఆత్మకూరు తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఎంఈఓ విజయ్ కుమార్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆగిపోయిన డబుల్ బెడ్ రూమ్‌ల పనులను వెంటనే ప్రారంభించాలి

**హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్**

**తొలి సమయం తొర్రూర్ జూలై 01**

ఆగిపోయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులను వెంటనే ప్రారంభించాలని మంగళవారం మునిసిపల్ కేంద్రం తొర్రూర్ 6వ వార్డ్ లో అంబేద్కర్ నగర్ కు చెందిన నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా తొర్రూర్ డివిజన్ టీం ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీఓ జి గణేష్, ఆఫీస్ లో ఎమ్మార్వో శ్రీనివాస్ కు ఆఫీస్ లో బాధితుల సమక్షంలో వినతి పత్రాల సమర్పించారు , ఈ సందర్భంగా బాధితులు సుదర్శన్, నరసయ్య, యాకయ్య,మాట్లాడుతూ, అందరికీ డబుల్ బెడ్ రూములు మంజూరైనప్పుడు మాకు అయినయి కానీ అందరి పూర్తయినవి కానీ మావి మాత్రం మధ్యలో ఆపినారు కాంట్రాక్టర్ లు డబ్బులు తీసుకుని ఆలస్యం చేస్తున్నారని ఆరోపించారు సందర్భంగా జాతీయ అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్ మాట్లాడుతూ..గృహ నిర్మాణము డబుల్ బెడ్రూం నిర్వాహన అధికారులు వెంటనే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని అన్నారు. లేని పక్షంలో సమస్య సాధనా పోరాటం చేస్తామన్నారు ఎమ్మార్వో ఆర్డీఓ ఆఫీస్ ముందు ధర్నాకు దిగడం జరిగింది అన్నారు ఈ కార్యక్రమంలో మహేశ్వరి, గురుకు యాకయ్య, కొత్తల వెంకన్న, యాకలక్ష్మి, సుజాత, మాచర్ల శ్రీలత, మైబా, పల్ల సోమక్క, ఈ బాధితులకు వెంటనే ఆగిపోయిన ఇండ్లను తక్షణమే పనులు ప్రారంభించి కంప్లీట్ చేయాలని అన్నారు, ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ పల్లెర్ల రమేష్, మండల ప్రెసిడెంట్ కొండ్లె ఉమేష్, తదితరులు పాల్గొన్నారు



# బస్తీ దవాఖానాలోని మందుల గిడ్డంగిపై ఆకస్మిక తనిఖీ

**మెరుగైన వైద్య సేవలు చేసేందుకు ఆరోగ్య కేంద్రాలు బాధ్యత గా పనిచెయ్యాలి**

**జిల్లా వైద్యాధికారి రవి రాథోడ్**



**తొలి సమయం మహబూబాబాద్, జూలై.01**

మహబూబాబాద్ పట్టణ పరిధిలోని బస్తీ దావఖానా లో ఉన్న మందుల గిడ్డంగిని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథో డ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆశా డేని పురస్కరించుకొని బయ్యారం ఆరోగ్య కేంద్రం లో ముల్కనూరు, గంధంపల్లి, వైద్య సిబ్బందితో, ఆరోగ్య కార్యక్రమాలపై అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే ని పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ ప్రజలకు సమయానికి మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు ప్రతి ఆరోగ్య కేంద్రం బాధ్యతగా పనిచేయాలని, రోగ నిర్ధారణ వైద్యం, మాత శిశు సంరక్షణ సేవలు, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని పేర్కొంటూ, వర్షాకాలంలో వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించాలని, ఆశా కార్యకర్తలకు మరియు ఆరోగ్య కార్యకర్తలు, ఆయా కేంద్రాల్లో శుభ్రత, ఔషధాలు సరి అయిన రీతిలో ఉండాలన్న దానిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, ప్రత్యేకమైన టెన్ బెడ్ ఫీవర్ వార్డును, ఆపరేషన్ థియేటర్ ని ప్రారంభించారు.డాక్టర్స్ డే పురస్కరించుకొని ఐ.డి.ఓ సి లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవి రాథోడ్, ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ శ్రవణ్ కుమార్, డాక్టర్ హనుమంతరావు, డాక్టర్ విజయ్ కుమార్, స్థానిక డాక్టర్ విజయ్ కుమార్ లకు, వైద్య సిబ్బంది అందరూ కూడా డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ శ్రవణ్ కుమార్, వైద్యాధికారులు అధికారులు డాక్టర్ విజయకుమార్, డాక్టర్ హనుమంతరావు, డాక్టర్ శివ, డాక్టర్ ఉస్మాన్, బస్తీ దావఖాన వైద్యాధికారి డాక్టర్ సుదీర్, జిల్లా డిప్యుటీ మాస్ మీడియా మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ కె.వి.రాజు,సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, సీసీ అనిల్ కుమార్, ఫార్మసి ఆఫీసర్ రామారావు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# డోర్నకల్, కురవి, సిరోలు మండలాల్లో ఎడ్యుకేషన్,ఆరోగ్య కేంద్రాల్లో తనిఖీ

**కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

**తొలి సమయం మహబూబాబాద్ జులై1**

మంగళవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,జిల్లాలోని డోర్నకల్,కురవి మండలలో విస్తృతంగా పర్యటించారు.బలపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు, సిబ్బంది యొక్క హాజరు పట్టికను, మందుల స్టాక్ వివరాలను,పరిసరాలను పరిశీలించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్ని ఆరోగ్య కేంద్రాలలో సరిపడా మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, షెడ్యూలు ప్రకారం వైద్య క్యాంపులు నిర్వహించాలని ఆదేశించారు. వెన్నారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు నాణ్యమైన న్యూట్రిషన్ ఫుడ్ అందించాలన్నారు.విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పరిశీలన, మన్నెగూడెం జిల్లా పరిషత్ హై స్కూల్ ను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి పాఠశాలలో ఏ .ఐ ద్వారా బోధింపబడుతున్న మ్యాథమెటిక్స్ ఇతర సబ్జెక్టులను విద్యార్థులు ఏ విధంగా నేర్చుకుంటున్నారో పరిశీలించి వారి పరిజ్ఞానాన్ని తెలుసుకున్నారు. ఉపాధ్యా యులు ఈ విద్యా సంవత్సరం పాఠశాలలో అడ్మిషన్లను గణనీయంగా పెంచినందుకు అభినందించారు.వెన్నారం ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను కూడా పరిశీలించినారు గ్రామస్తుల సహకారంతో పాఠశాలలో ఎన్రోల్మెంట్ గణనీయంగా పెంచుటలో గ్రామస్తుల భాగస్వామ్యాన్ని కూడా గమనించి గ్రామస్తులను అభినందించారు. రెండు పాఠశాలల్లోని భౌతిక వనరులను, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి తగిన సూచనలు చేసినారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట జిల్లా విద్యా శాఖ అధికారి ఏ.రవీందర్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## వీధి దీపాలు లేక అంధకారంలో

# కౌసల్య దేవి పల్లి గ్రామం

**గత ఆరు నెలలుగా వెలగని వీధి దీపాలు**



**తొలి సమయం దంతాలపల్లి జూలై 01 :**

నర్సింహులపేట మండలంలోని కౌసల్యదేవిపల్లి గ్రామంలో గత కొన్ని రోజులుగా వీధి దీపాలు లేక, ప్రజలు బయటకు రావడానికి జంకుతున్నారు, పొద్దు గ్రూకితే పురుగు పూసి పాము, తేలు, కరుస్తాయని భయంతో, గ్రామంలో దొంగల భయంతో, తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు, ఇట్టి సమస్యపై గ్రామ పంచాయతీ సిబ్బందితో పదేపదే వీధి దీపాల ఏర్పాటుకు ప్రజలు వినతి చేసిన కూడా, అధికారులు పెడచెవిన పెడుతున్నారు, ఇట్టి విషయంపై జిల్లా అధికారులు దృష్టి సారించి కొరతను నివారించాలని ప్రజలు కోరుచున్నారు,మేము అధికార పార్టీ నాయకులం అని చెప్పుకుంటూ అక్రమ ఇసుక ట్రాక్టర్ వద్ద వసూళు చేసిన వేలా రూపాయల సొమ్ము సొంత జెబ్బుల్లో వేసుకుంటున్న గ్రామంలోని అధికార పార్టీ నాయకులు పై గ్రామ ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు అనేది గమనార్హం విధీ లైట్లు ఏర్పాటు చేయటానికి ఫండ్స్ లేవని చెప్పిగ్రామ పాలన అధికారి గ్రామ సిబ్బందితో అక్రమ ఇసుక రవణా ట్రాక్టర్ల వద్ద వసూళ్ళు చెపిస్తున్నట్టు ఆరోపణలు వినపడుతున్నాయిజిల్లా అధికారులు చొరవ తీసుకొని వీధి లైట్లు వేసేలా చూడాలని గ్రామస్తుల కోరుకుంటున్నారు

# ఎంపి రామ సహాయం సింప్లిసిటీ

**రోడ్డు పక్కన క్యాన్వాయ్ ఆపి టిఫిన్ చేసిన ఎంపి**



**తొలిసమయం, కొత్తగూడెం, జూలై 01 :** ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకుల జీవితం ఎంత విలాసవంతంగా ఉంటుందో మనకు తెలియంది కాదు కూర్చున్న చోటే కోరుకున్నవన్నీ సమకూరతాయి. వారి పర్యటనల సమయంలో కూడ మాములు హడావుడి ఉండదు పోలీసులు, భద్రతా సిబ్బంది, చుట్టు ఉండే అభిమానులతో హడావిడి కనిపిస్తుంది. కానీ ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాంరెడ్డి చాలా సింపుల్‌గా కనిపించారు. జోరుగా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్క చేయకుండా భద్రాద్రి జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలంలో పర్యటించారు. ఇదే క్రమంలో గౌండ్ల రామవరం ప్రభుత్వ పాఠశాల ఎదురుగ ఓ పాకలో జయలక్ష్మి అనే మహిళా నిర్వహిస్తున్న టిఫిన్ సెంటర్ వద్ద తన కాన్వాయ్ ఆపి ఎలాంటి హడావుడి లేకుండా అక్కడ జయలక్ష్మి ఇచ్చిన గారెలు చెట్నీ వేసుకుని తిన్నారు. గారెలు చాలా బావున్నాయంటూ తన వెంట ఉన్నవారికి చెప్పారు. తన హోటల్‌కు వచ్చింది ఎంపి అని తెలుసుకున్న జయలక్ష్మి తాను మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ అభిమానినే అని తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలనీ కోరారు. అర్హులైన అందరికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేందుకు కృషి చేస్తున్నామని వచ్చే విడతలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యేలా చూస్తామని ఎంపి హామీ ఇవ్వడంతో జయలక్ష్మి సంతోషం వ్యక్తం చేశారు.

# స్థానిక సమరానికి సిద్ధం కండి

**కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఎంపి రామసహాయం పిలుపు**

**సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించండి**

**లక్ష్మిదేవిపల్లి మండలంలో ఖమ్మం ఎంపి ఆర్ఆర్ఆర్ విస్తృత పర్యటన**



**తొలిసమయం కొత్తగూడెం / లక్ష్మిదేవిపల్లి, జూలై 01 :** స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని ఖమ్మం ఎంపి రామ సహాయం రఘు రాంరెడ్డి కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. లక్ష్మిదేవిపల్లి మండలం బంగారు చెలక, మైలారం, గట్టుమల్ల, రేగళ్ల, లక్ష్మిదేవిపల్లి, చాతకొండ, సీతారాంపురం, తెలగరామవరం, హేమచంద్రాపురం ఉమ్మడి పంచాయతీల పరిధిలో స్థానిక నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘు రాంరెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్లమురళి, తూము చౌదరి, పెద్దబాబు లతో కలిసి పాల్గొన్నారు. కాంగ్రెస్ శ్రేణులు ఎంపి కి ఘన స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీ, వార్డు సభ్యులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని పేర్కొన్నారు. 10ఏళ్ళు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ నాయకులకు ఎలా బుద్ధి చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు సహకారం ఇచ్చారో అదే రీతిలో స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతు పలికిన వారిని గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.22వేల కోట్లతో రైతు భరోసాను అమలు చేసిందని, రూ. 12వేల కోట్లతో పేదలకు రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం సరఫరా చేస్తోందని, 55 లక్షల ఇండ్లకు ఉచిత కరెంట్ అందిస్తున్నామని, ఉచిత బస్సు పథకానికి 4 వేల కోట్లు ఖర్చు పెడుతున్నట్టు తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. గతంలో పదేళ్లు ఉన్న బీఆర్ఎస్ సర్కార్ హయాంలో చేసిందేమీ లేదని.. కుంగిన, కూలిన కాళేశ్వరం, దరిద్రమైన ధరణి మాత్రమే కనిపిస్తున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్, మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి గౌస్ పాషా, మాజీ పాక్స్ డైరెక్టర్ కూచిపూడి జగన్, ఐఎన్టీయూసి వైస్ ప్రెసిడెంట్స్ ఎండి రజాక్, పితాంబరం, రైల్వే బోర్డు మెంబెర్ శ్రీనివాస్ రెడ్డి, టెలికం బోర్డు సభ్యులు బోదాసు కనకరాజు, లక్ష్మిదేవిపల్లి మండల కాంగ్రెస్ నాయకులు వరుస నరసింహారావు, పెట్టి ఎంకన్న, పూసమ్ సత్యనారాయణ, బుర్ర శంకర్, పాయం లక్ష్మీనరసు, బరపాటి శ్రీను, పట్టాభి, రమణారెడ్డి, బట్టు రమేష్, నరేష్, దేవరగట్ల ప్రసాద్, కొంపల్లి వీరయ్య, దయ్యాల సమ్మయ్య, ఉబ్బని రాజు, వజ్జా చందు, బోయిన్పల్లి రాము, మైనార్టీ నాయకులు అయూబ్ ఖాన్, అప్సర్ ఖాన్, అంతడుపుల కృష్ణ, సూరిబాబు, జరీనా, రమ, కొత్తగూడెం కాంగ్రెస్ నాయకులు బాలపాసి, బాలిశెట్టి సుందర్ రాజ్, పోస్ట్ ఆఫీస్ శ్రీను, గొల్ల శ్రీను, యూత్ కాంగ్రెస్ నాయకులు తాటి పవన్, కసనబోయిన రామ్మూర్తి, మాజీ సర్పంచ్ లు చింతా సుజాత, బాధవత్ అనూష, పూనెం సంధ్య, పద్మ మరియు తదితరులు పాల్గొన్నారు.